సామాజిక తనిఖీలో భాగంగా రికార్డులను పరిశీలిస్తున్న ఏపీడీ శాంతకుమారి

ఎంబీ రికార్డులు లేకుండానే బిల్లులు

- అవెన్యూ ప్లాంటేషన్ మొక్కలకు రక్షణ కరువు
- కూలీల పనుల్లో అవకతవకలు
- ఎంపీడీవో, ఏపీవో పర్యవేక్షణ లోపం
- సామాజిక తనిఖీలో వెల్లడి

మహబూబాబాద్ రూరల్, మే 21 : ఉపాధి పథకంలో భాగంగా గ్రామాల్లో చేసిన పనులకు సంబంధించి ఎంబీ రికార్డులు లేకుండానే ఏఈలు, పంచాయతీ కార్యదర్శులు బిల్లులు చెల్లించినట్లు సామాజిక తనిఖీలో వెల్లడైంది. మంగళవారం రెండో రోజు మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో పర్వతగిరి, నడివాడ, కంబాలపల్లి, సీత్లతండా, దర్గాతండా, మల్యాల గ్రామాల సామాజిక తనిఖీ సమావేశాన్ని ఏపీడీ శాంతి కుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీడీ మాట్లాడుతూ.. హరితహారంలో భాగంగా పర్వతగిరి గ్రామంలో 2,050 మొక్కలను నాటగా, అందులో కేవలం 60 మొక్కలు మాత్రమే బతికాయని, మిగతా 1990 మొక్కలు ఎండిపోయాయన్నారు. కొన్ని ఏరియాల్లో పని చేసిన కూలీలకు చీటీలు పంచకపోవడంతోపాటు జాబ్‌కార్డులు అప్‌గ్రేడ్ చేయకపోవడంతో కూలీలకు నష్టం జరిగిందన్నారు. నడివాడ, దర్గాతండాలో పీఆర్ ఏఈ రికార్డులు అందజేయలేదని చెప్పారు. కొన్ని గ్రామాల్లో జీపీ రికార్డులను చూపకుండా పంచాయతీ కార్యదర్శులు దాచి పెట్టినట్లు తెలిపారు. మరికొన్ని గ్రామాల్లో వర్క్ ఎస్టిమేషన్ చేయకుండా పనులు నిర్వహించినట్లు చెప్పారు. ఉపాధి పనులపై ఎంపీడీవో పర్యవేక్షణ లేకపోవడంతో పంచాయతీ కార్యదర్శులు ఇష్టారాజ్యంగా వ్యవహరించారని మండల ప్రజలు చర్చించుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవికుమార్, ఏపీవో రమేశ్, ఎస్సార్పీలు నరేశ్ పాల్గొన్నారు.

డీఈవో రామారావుపై చర్యలు తీసుకోవాలి

మహబూబాబాద్ రూరల్, మే 21 : ఔట్ సోర్సింగ్ ఉద్యోగి పార్వతిని మానసికంగా వేధిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారి రామారావుపై కలెక్టర్ వెంటనే శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధరావత్ వెంకన్న కోరారు. మంగళవారం ఆయన డీఈవో కార్యాలయంలో పార్వతిని కలిసి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2017 నుంచి టెండర్‌గా విధులు నిర్వర్తిస్తున్న పార్వతిని తొలగించేందుకు డీఈవో రామారావు శతవిధాలా ప్రయత్నిస్తున్నాడని, గిరిజన మహిళపై ఇంత వివక్ష చూపుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం సరికాదన్నారు. కలెక్టర్ వెంటనే స్పందించకపోతే అన్ని కుల, రాజకీయ సంఘాలతో కలిసి పోరాటాన్ని ఉధృతం చేస్తామన్నారు. గుగులోత్ నందులాల్, రాంబా బు, బాలాజీ నాయక్, సురేశ్, కిషన్ పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలలో చేరండి

ఇంటింటికీ జూనియర్ కళాశాల అధ్యాపక బృందం ప్రచారం

తొర్రూరు, మే 21: డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరాలంటూ ప్రిన్సిపాల్, అధ్యాపకులు మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండలంలోని అమ్మాపురం, గుర్తూరు, చీకటాయపాలెం, నాంచారిమడూర్, అవుతాపురం గ్రామాల్లో పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులకు కరపత్రాలు పంచారు. కళాశాల ఉత్తీర్ణత శాతాన్ని వివరించి, కళాశాలలో చేరాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ రమేశ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీసీ, బీపీసీ, సీఈసీ, హెచ్ఈసీ, ఈటీ ఎలక్ట్రికల్ కోర్సులు తెలుగు, ఇంగ్లిష్ మీడియంలో అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ కళాశాలలు ఫలితాలు సాధిస్తున్నాయన్నారు. అధ్యాపకులు ఉప్పలయ్య, సువర్ణ, నర్సయ్య, మల్లయ్య, శివరామకృష్ణ, అలీ, రాజేశ్ పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం చేస్తున్న అధ్యాపకులు

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియజేయునది ఏమనగా! నా క్లయింట్ అయిన పెద్ది సంతోష్‌కుమార్, తండ్రి: కీ.శే.లు పెద్ది నాగేశ్వర్‌రావు, వృత్తి: వ్యాపారం, వయస్సు: 49 సం||లు, నివాసం: ఇ.నెం. 12-7-59, ఎస్.వి.ఎన్. రోడ్, వరంగల్ డిస్ట్రిక్ గారు శ్రీ మర్త కిశోర్‌కుమార్, తండ్రి: సాంబయ్య, వృత్తి: వ్యాపారం, వయస్సు: 36 సం||లు, నివాసం: ఇ.నెం. 10-35, రాఘువపట్నం, వరంగల్ గారికి వరంగల్ పట్టణములోని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఏనుమాములలో గల సర్వే నెం. 79/B1 మరియు 79/B2 లో 1524.00 చ.గ.లు గల ఖాళీ స్థలము కలదు. ఇట్టిభూమిని నా క్లయింట్ పెద్ది సంతోష్‌కుమార్, తండ్రి: కీ.శే.లు పెద్ది నాగేశ్వర్ రావు, వృత్తి వ్యాపారం, వయస్సు: 49 సం||లు, నివాసం: ఇ.నెం. 12-7-59, ఎస్.వి.ఎన్. రోడ్డు, వరంగల్ డిస్ట్రిక్ గారు విక్రయ దస్తావేజు ఏర్పర్చుకోనైనది. కావున పైన తెలుపబడినటువంటి ఆస్తిపైన ఎవరికైన ఎలాంటి అభ్యంతరములు గానీ, ఆక్షేపణలు గానీ ఉన్నచో ఈ దిగువ తెలిపిన అడ్రస్‌కు ఏడు (7) రోజులలోగా తెలుపగలరు. ఎలాంటి అభ్యంతరములు, ఆక్షేపణలు రానిచో నా క్లయింట్ తన పేరు మీద కానీ వారి నామిని పేరు మీద కానీ రిజిస్ట్రేషన్ చేసుకొనగలరు. తరువాత వచ్చు అభ్యంతరములు చెల్లనేరవు.

షెడ్యూలు ఆస్తి: వరంగల్ పట్టణములోని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఏనుమాములలో గల సర్వే నెం. 79/B1 మరియు 79/B2 లో 1524.00 చ.గ.లు గల ఖాళీ స్థలము ఈ క్రింది దిగువ తెలిపిన హద్దులలో ఉన్నది. తూర్పు: 15 ఫీట్ల బండ్ల బాట, పడమర: ఎన్. కొండయ్య గారి ఖాళీ స్థలము, ఉత్తరం: కోరె సమ్మయ్య మరియు గట్టుకూరి రాజేందర్ గార్ల ఖాళీ స్థలము, దక్షిణం: కామగంటి భాస్కర్ గారి ఖాళీ స్థలము.

తేది. 21-05-2024

ఇట్లు: కొమురవెల్లి కాశీనాథ్ అడ్వకేట్, ఇ.నెం. 12-7-40, రామన్నపేట, వరంగల్. Cell: 9885243704

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043.
NTW-323227

WANTED

★ ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. Ph: 8977639662 / 8977639663.
NT-327722-All

CHANGE OF NAME

G. RADHA D/o G. BHADRAIAH (Old Name) my name changed as VELAGANDULA RADHIKA W/o LATE V. SRIDHAR (Updation Aadhar and DOB: 12-12-1982) D/o G. Bhadraiah (New Name). R/o H.No. 4-5-2, Kothur Road, Hanamkonda Dist. TS.

CHANGE OF NAME

★I, PARAMKUSHAM VYSHNAVI (New Name), Previously called CHATHARAJU VYSHNAVI (Old Name) and R/o H.No. 15-7-191, Ramannapet, Warangal Mandal, Warangal District-506 002. Telangana.State., India and Solemnly Declare.
NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777618

WARANAGAL 9182777556 9182777557

JAYASHANKAR BHUPALPALLY - 9182777559

MULUGU - 9182777135

MAHABUBABAD - 9182777554

JANGAON - 9182777565

భగీరథ నీరు వృథా

పట్టించుకోని అధికారులు

బయ్యారం/దంతాలపల్లి, మే 21: అధికారుల నిర్లక్ష్యం కారణంగా మిషన్ భగీరథ నీరు వృథాగా పోతున్నది. మండుతున్న ఎండలతో ఓ వైపు తాగు నీరందక ప్రజలు అల్లాడిపోతుండగా, మరోవైపు అధికారుల నిర్లక్ష్యం కారణంగా స్వచ్ఛమైన భగీరథ జలాలు వృథాగా పోతున్నాయి. బయ్యారం గ్రామ శివారులోని రంగాపురం ముత్యాలమ్మ గుడి వద్ద మిషన్ భగీరథ చెక్‌వాల్వ్ వద్ద నీరు లీక్ అవుతూ వృథాగా పోతున్నది. అధికారులు స్పందించి నీటి వృథాను అరికట్టాలని కోరుతున్నారు. అలాగే దంతాలపల్లి మండలంలోని వాల్యాతండా గ్రామ పంచాయతీ పరిధిలోని సీంగితండాకు వెళ్లే మిషన్ భగీరథ పైపులైన్ చాలాకాలంగా లీకై నీరంతా వృథాగా పోతున్నది. ఆ నీరంతా దాట్ల గ్రామానికి చెందిన రైతులు గుండాల ఐలయ్య, లింగయ్య వ్యవసాయ భూమిలోకి చేరడంతో దుక్కి దున్నే పరిస్థితి లేకుండా పోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లీకేజీ విషయాన్ని అధికారులు దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు.


బయ్యారం: చెక్‌వాల్వ్ లీకై వృథాగా పోతున్న భగీరథ నీరు

దంతాలపల్లి : సింగితండా వద్ద మిషన్ భగీరథ పైపులైను లీకేజీ కావడంతో వృథాగా పోతున్న నీరు

ఇటుక బట్టీని పరిశీలించిన అధికారులు

- ఐబీ, మైనింగ్ అధికారులకు నివేదిక
- 'నమస్తే తెలంగాణ' కథనానికి స్పందన

నెల్లికుదురు, మే 21: 'ఇటుక బట్టీకి చెరువు మట్టి' అనే శీర్షికతో ఈ నెల 20న 'నమస్తే తెలంగాణ'లో ప్రచురితమైన కథనానికి రెవెన్యూ అధికారులు స్పందించారు. మంగళవారం బట్టీలో నిల్వ చేసిన చెరువు మట్టిని పరిశీలించారు. మేచరాజుపల్లి శివారులోని ఇటుక బట్టీ యజమాని మెచరాజుపల్లి తూర్పు చెరువు నుంచి ఇష్టానుసారంగా ట్రాక్టర్లతో చెరువు మట్టిని తరలించి బట్టీలో ఇటుక తయారీ కోసం నిల్వ చేశాడు. ఈ సందర్భంగా తహసీల్దార్ రాజు మాట్లాడుతూ.. చెరువు మట్టిని తరలించి ఇటుక బట్టీలో నిల్వ చేయడంపై పూర్తి నివేదికను సిద్ధం చేసి ఐబీ, మైనింగ్ అధికారులకు పంపిస్తామన్నారు. నివేదిక ఆధారంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బట్టీ యజమానిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఇటుక బట్టీలో నిల్వ చేసిన మట్టిని పరిశీలిస్తున్న ఆర్ఐ

రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఝాన్సీరాజేందర్‌రెడ్డి

రాజీవ్‌గాంధీకి ఘన నివాళి

తొర్రూరు, మే 21: ఆధునిక భారతావనికి పునాదులు వేసిన గొప్ప వ్యక్తి మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ అని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం డివిజన్ కేంద్రంలో రాజీవ్‌గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

నేటి నుంచి బ్రహ్మోత్సవాలు

నర్సింహులపేట, మే 21: మండల కేంద్రంలోని కపిలగిరిగుట్టపై వెలసిన శ్రీయోగానంద లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు నేటి(బుధవారం) నుంచి ప్రారంభించనున్నట్లు శ్రీ యోగానంద లక్ష్మీనర్సింహస్వామి సేవా సమితి సభ్యులు తెలిపారు. 23 రాత్రి లక్ష్మీనరసింహస్వామి, చెంచులక్ష్మి, అదిలక్ష్మి కల్యాణ తంతు నిర్వహిస్తామన్నారు. కల్యాణంలో పాల్గొనే భక్తులు రూ.516 చెల్లించాలన్నారు. 25న బండ్లు తిరిగే కార్యక్రమం, 26న చక్రస్థానంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని తెలిపారు.

నేరడ చెరువులో చేపలు పడుతున్న తండా ప్రజలు

నేరడ చెరువు లూటీ

కురవి, మే 21: నేరడ చెరువును మంగళవారం చుట్టు పక్కల గ్రామాలు, తండా ప్రజలు లూటీ చేశారు. ఒక్కసారిగా ప్రజలు చెరువులోకి దిగి వలలతో చేపలను పట్టుకున్నారు. రూ.లక్షల్లో నష్టం జరిగిందని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేశారు.

కానిస్టేబుల్ ఇంట్లో చోరీ

తులం బంగారం, రూ.46 వేల నగదు అపహరణ

మహబూబాబాద్ రూరల్, మే 21 : పట్టణంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సమీపంలో ఓ కానిస్టేబుల్ ఇంట్లో ఆదివారం రాత్రి చోరీ జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. పట్టణ శివారులోని సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ సమీపంలో హెడ్ క్వార్టర్‌లో ఏఆర్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న సుందర్ అద్దె ఇంట్లో ఉంటున్నాడు. రెండు రోజుల క్రితం తన సొంత పని నిమిత్తం హైదరాబాద్‌కు వెళ్లాడు. ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి ముందు ఉన్న గోడ దూకి ఇంట్లోకి చొరబడి బీరువాలో ఉన్న తులం బంగారం, రూ.46వేల నగదును అపహరించినట్లు స్థానికులు తెలిపారు.

సబ్సిడీపై జీలుగ విత్తనాలు

తొర్రూరు/దంతాలపల్లి, మే 21: రైతులకు సబ్సిడీపై జీలుగ విత్తనాలు అందిస్తున్నట్లు తొర్రూరు, దంతాలపల్లి మండల వ్యవసాయ అధికారులు కుమార్‌యాదవ్, సందీప్, శిరీష మంగళవారం తెలిపారు. 30కిలోల బస్తాకు రూ.1,116 చెల్లించాలని వారు తెలిపారు.

కాంగ్రెస్ మరో ఘరానా మోసం

- రైతులను వంచించిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం
- సన్న వడ్లకే మద్దతు ధర నిర్ణయం
- రాకేశ్‌రెడ్డిని గెలిపించి మల్లన్నకు బుద్ధి చెప్పాలి
- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పిలుపు

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి దయాకర్‌రావు

తొర్రూరు, మే 21 : నయవంచనకు, మోసపూరిత వాగ్దానాలకు ట్రేడ్‌మార్క్‌గా మారిన కాంగ్రెస్.., తాజాగా వరికి మద్దతు ధర విషయంలో దగా చేసిందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మండిపడ్డారు. తొర్రూరు డివిజన్ కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుతోపాటు ఆ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి చింతపండు నవీన్(మల్లన్న) వ్యవహారశైలిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఆగంచేసేలా, వ్యవసాయ రంగానికి ముప్పు తెచ్చేలా వ్యవహరిస్తున్నదని, బోగస్ హామీలన్ని నెరవేర్చడం భారంగా మారడంతో పాలన చేతకాక కాలయాపనతో పబ్బం గడుపుతున్నదన్నారు. రైతులు ఎన్నైనా వడ్లు పండించుకోండి.. క్వింటాలు రూ.500 బోనస్ ఇవ్వడంతో పాటు ధాన్యం మొత్తం కొనే బాధ్యత తనదే నంటూ గత ఏప్రిల్ 21న నిజామాబాద్ బహిరంగ సభలో ప్రకటించిన రేవంత్‌రెడ్డి, సోమవారం జరిగిన క్యాబినెట్ మీటింగ్‌లో మాత్రం సన్నవడ్లకే బోనస్ ఇస్తామని నిర్ణయించడం సిగ్గుచేటన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు దొడ్డు రకం ధాన్యానికి మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేసిన కాంగ్రెస్, అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చడం వారి అవివేకానికి నిదర్శనమన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో అసత్య ప్రచారాలు చేసి కేసీఆర్‌పై నిందలు వేశారని, మేడిగడ్డ పనికిరాదని ప్రకటనలు ఇచ్చి ఇప్పుడు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తిరుగుబాటుతో అధికారుల నివేదిక ఆధారంగా నిపుణుల పర్యవేక్షణలో మరమ్మతు చేయిస్తామని ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. మీడియా ముసుగులో బ్లాక్ మెయిలింగ్ దందాలకు పాల్పడి అడ్డగోలుగా సంపాదించి కాంగ్రెస్‌లో చేరి ఎమ్మెల్సీగా పోటీచేస్తున్న చింతపండు నవీన్ (మల్లన్న)కు పట్టభద్రులు ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఛీటింగ్, బ్లాక్‌మెయిలింగ్ వంటి ఎన్నో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడి 56 క్రిమినల్ కేసుల్లో నిందితుడిగా ఉన్న మల్లన్న గెలిస్తే శాసన మండలికి కళంకంగా మారుతాడని, పట్టభద్రులు విజ్ఞతతో ఆలోచించి బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకుడు మెట్టు శ్రీనివాస్, ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, బీఆర్ఎస్ నేత డాక్టర్ పొనుగోటి సోమేశ్వర్‌రావు, అనమాండ్ల ప్రదీప్‌రెడ్డి, కుర్ర శ్రీనివాస్, కళావతి, మాచెర్ల వెంకన్న, తూర్పాటి రవి, మాంకాళి భూపతి, లేగల వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

దుర్గమ్మకు పూజలు

తొర్రూరు మున్సిపల్ కేంద్రంలోని దుబ్బతండా, నాంచారిమడూర్, గుడిబండ తండాల్లో నిర్వహించిన దుర్గామాత వేడుకల్లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, బీఆర్ఎస్ నేతలతో కలిసి ప్రత్యేక పూజలు చేపట్టారు.

అంకితభావంతో పనిచేయాలి

డీఎంహెచ్‌వో కళావతిబాయి

మహబూబాబాద్, మే 21 : వైద్య సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వర్తించాలని డీఎంహెచ్‌వో కళావతిబాయి సూచించారు. మంగళవారం ఆమె జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కాలనీలో ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. సాధారణ ప్రసవాల వల్ల కలిగే ప్రయోజనాలను మహిళలకు వివరించాలన్నారు. అనంతరం జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయంలో ఆశ నోడల్ పర్సన్స్‌తో సమీక్ష నిర్వహించారు. ఆరోగ్య నిలకడ లో జిల్లాను రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలపాలన్నారు. గర్భస్రావాలపై పూర్తి నిఘా ఉంచాలన్నారు. ప్రోగ్రాం అధికారి డాక్టర్ బిందుశ్రీ, జిల్లా మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, డీపీహెచ్ఎన్‌వో మంగమ్మ, ఎన్‌హెచ్ఎం డీపీఎంవో రుక్ముద్దీన్ పాల్గొన్నారు.

అంబేద్కర్ నగర్‌లో ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న డీఎంహెచ్‌వో

ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపిస్తే కష్టాలే

పెద్దవంగర, మే21 : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపిస్తే కష్టాలేనని, బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య కోరారు. మంగళవారం ఉప్పరగూడెం, అవుతాపురం గ్రామాల్లో ఆయన ముఖ్యనాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. పట్టభద్రులంతా రాకేశ్‌రెడ్డికి అండగా నిలువాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు కృష్ణమూర్తి, సమ్మయ్య, సోమయ్య, సత్తయ షర్ఫొద్దీన్, కొమురయ్య, సోమనర్సయ్యగౌడ్, రమేశ్, ధర్మపాల్, బయ్యన్న, దయాకర్ పాల్గొన్నారు.


అవుతాపురంలో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నేతలు

రాష్ట్రంలో గణనీయంగా మత్స్యరంగం అభివృద్ధి

రాష్ట్ర మత్స్యశాఖ కమిషనర్ గోపి

తొర్రూరు, మే 21 : రాష్ట్రంలో మత్స్య రంగం గణనీయమైన అభివృద్ధిని సాధించిందని మత్స్య శాఖ కమిషనర్ బీ గోపి తెలిపారు. మంగళవారం మండలంలోని వెలికట్ట శివారు మిషన్ భగీరథ గెస్ట్‌హౌస్‌లో రాష్ట్ర మత్స్యశాఖ కమిషనర్ గోపిని జిల్లా ముదిరాజ్ మహాసభ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల జిల్లా చీఫ్ ప్రమోటర్ కొత్తూరు రమేశ్, ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు చిల్లా సహదేవ్ ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు. అనంతరం వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఉచిత చేప పిల్లల పంపిణీ కొనసాగించాలని, మత్స్యకారులకు వాహనాలు అందించాలని, గత ప్రభుత్వంలో అమలు చేసిన మత్స్యశాఖ అభివృద్ధి పథకాలు కొనసాగించాలని కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ గోపి మాట్లాడుతూ.. చేపల చెరువులపై దళారుల పెత్తనాన్ని నిర్మూలించి మత్స్యకారులకే పూర్తి హక్కులు కల్పించామని, భవిష్యత్‌లో ఇతర రాష్ట్రాలు, దేశాలకు చేపలను ఎగుమతి చేసే స్థాయికి తెలంగాణ చేరుతుందని ధీమా వ్యక్తంచేశారు. మహిళా మత్స్యకారులను ప్రోత్సహించడానికి వివిధ రకాల చేపల వంటకాలపై ఉచితంగా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేక డ్రైవ్ ద్వారా మత్స్య సొసైటీల్లో 45వేల మందికి పైగా సభ్యత్వాలతోపాటు వలలు, రూ.10 లక్షల విలువైన 150 వాహనాలను 60 శాతం సబ్సిడీపై అందజేశామన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 4 లక్షల టన్నుల చేపలు ఉత్పత్తి అవుతున్నాయని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 3.50లక్షల మంది సభ్యులతో 5వేల మత్స్య సొసైటీలను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డేవిడ్, జిల్లా మత్స్య శాఖ అధికారి నాగమణి, ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు మారబోయిన రాంభద్రం పాల్గొన్నారు.

మత్స్యశాఖ కమిషనర్ గోపిని సన్మానిస్తున్న ముదిరాజ్ మహాసభ నాయకులు

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి

మహబూబాబాద్, మే 21 : మున్సిపాలిటీలో జరిగే అభివృద్ధి ప నులను పూర్తి నాణ్యతతో చేపట్టాలని మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి అధికారులు, కాంట్రాక్టర్లను ఆదేశించారు. మంగళవారం ఆయన 23వ వార్డులో సీసీ రోడ్డు పనులను పరిశీలించి మాట్లాడారు. ప్రజలకు నిత్యం అవసరమయ్యే అభివృద్ధి పనులపైనే దృష్టి కేంద్రీకరిస్తామన్నారు. తాగునీటికి అంతరాయం కలుగకుండా నిత్యం సరఫరా చేయాలన్నారు. వేసవిలో మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు.

23వ వార్డులో సీసీరోడ్డును పరిశీలిస్తున్న రామ్మోహన్‌రెడ్డి

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

తొర్రూరు, మే 21 : రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతిచెందిన ఘటన మండలంలోని ఫత్తేపురం గ్రామ శివారులో వరంగల్-ఖమ్మం ప్రధాన రహదారిపై మంగళవారం రాత్రి జరిగింది. ఎస్సై జగదీశ్ కథనం ప్రకారం.. నర్సింహులపేట మండలం ముంగిమడుగు గ్రామ శివారు పత్నితండాకు చెందిన బానోత్ భరత్ (19) అతడి బావ గుగులోత్ రఘు హైదరాబాద్ నుంచి ద్విచక్రవాహనంపై ఇంటికి వస్తున్నారు. ఈ క్రమంలో ఫత్తేపురం శివారులో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో తీవ్రగాయాలతో భరత్ అక్కడికక్కడే మృతిచెందాడు. రఘుకు స్వల్ప గాయాలు కాగా చికిత్స నిమిత్తం దవాఖానకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా, భరత్ హైదరాబాద్‌లో ఇంటర్ చదువుతున్నాడు. పత్నితండా అతడి తాత మృతిచెందడంతో అంత్యక్రియలకు బైక్‌పై తన బావ రఘుతో కలిసి హైదరాబాద్ నుంచి ఇంటికి వస్తుండగా ప్రమాదం జరిగింది.

ఘనంగా బొడ్రాయి మహోత్సవం

బయ్యారం, మే 21: మండలంలోని బాల్యతండాలో బొడ్రాయి మహోత్సవం మంగళవారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ముత్యాలమ్మ తల్లి, ఆంజనేయస్వామి విగ్రహాలను ప్రతిష్ఠించి మూడు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ వేడుకల్లో జడ్పీ చైర్‌పర్సన్ అంగోత్ బిందు పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు శ్రీకాంత్‌నాయక్, రామూనాయక్, సుధాకర్, దేవోజీ, సునీల్, రవినాయక్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ తల్లికి బోనాలు

దంతాలపల్లి, మే 21: మండలంలోని కుమ్మరికుంట్ల గ్రామస్తులు మంగళవారం రేణుకాఎల్లమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. ఎల్లమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా మహిళలు కొత్త కుండలను తీసుకొచ్చి నైవేద్యం వంటి బోనాలతో ఆలయానికి చేరుకున్నారు. ఎల్లమ్మ తల్లికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

ధాన్యం తరలింపునకు జాప్యం ఎందుకు..?

వ్యవసాయశాఖ సంచాలకుడు గోపి

పెద్దవంగర, మే21: కాంటాలైన ధాన్యం తరలింపులో జాప్యమెందుకు..?, వెంటనే మిల్లులకు తరలించాలని హైదరాబాద్ వ్యవసాయ శాఖ సంచాలకుడు గోపి అధికారులను ఆదేశించారు. మంగళవారం మండలంలోని అవుతాపురం గ్రామంలోని పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఆగ్రోస్ కేంద్రంలో రైతులకు జీలుగ విత్తనాలను పంపిణీ చేసి మాట్లాడారు. వానకాలం సీజన్ ప్రారంభమవుతున్నందున రైతులు నకిలీ విత్తనాలపై జాగ్రత్తగా ఉండాలన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్, ఆర్డీవో నర్సింహారావు, తహసీల్దార్ మహేందర్, ఏవో కుమార్‌యాదవ్, హార్టికల్చర్ అధికారి రాజేశ్, ఆర్ఐ లష్కర్, పీఏసీఎస్ సీఈవో మురళి పాల్గొన్నారు.

జీవ వైవిధ్యాన్ని రక్షించుకోవాలి

మహబూబాబాద్ రూరల్, మే 21 : జీవ వైవిధ్యాన్ని సంరక్షించుకోవాలని జీవ వైవిధ్య కమిటీ సభ్యుడు, హరిత మిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న అన్నారు. మంగళవారం ఆయన పట్టణవాసులతో జీవ వైవిధ్య ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వనాలు, వన్యప్రాణులు, నీటి నిల్వలు, ప్రకృతి వనరులను కాపాడుకోవాలన్నారు. ప్రపంచ జీవ వైవిధ్య దినోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, కళావతి, కిరణ్, ప్రణీత్ సాయి పాల్గొన్నారు.

సకాలంలో యూనిఫామ్‌లు అందించాలి

డీఈవో రామారావు

కేసముద్రం, మే 21: విద్యార్థులకు సకాలంలో యూనిఫామ్‌లు అందించాలని డీఈవో రామారావు సూచించారు. మంగళవారం యూనిఫామ్‌లకు సంబంధించిన క్లాత్‌ను టైలర్లకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసముద్రం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 3,496 మంది విద్యార్థులు చదువుకుంటున్నారని, వారిలో 2,436మందికి, ఇనుగుర్తి మండలంలో 1,498 మంది విద్యార్థులుండగా, వారిలో 1019మందికి యూనిఫామ్‌ల కోసం క్లాత్ అందజేసినట్లు తెలిపారు. జూన్ 5లోపు విద్యార్థులకు ఏకరూప దుస్తువులను అందజేయాలని టైలర్లకు సూచించారు. కార్యక్రమంలో షేక్ ఖాదర్, సుధాకర్, వెంకటనారాయణ, భిక్షపతి పాల్గొన్నారు.

నెల్లికుదురులో..

నెల్లికుదురు, మే 21 : నెలాఖరుకల్లా యూనిఫామ్స్ స్టిచింగ్ పూర్తి చేసి పాఠశాలల హెచ్ఎంలకు అందజేయాలని డీఆర్‌డీఏ పీడీ జయశ్రీ అన్నారు. నెల్లికుదురు మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో మంగళవారం డీఆర్‌డీఏ డీపీఎం నళిని, మండల విద్యాశాఖ అధికారి గుగులోత్ రాముతో కలిసి పాఠశాలలకు యూనిఫామ్ క్లాత్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో ఏపీఎం వరదయ్య, ఎంఐఎస్ కో ఆర్డినేటర్ ఎం సుధాకర్, సీఆర్పీలు రవి, జే కవిత, బీ కవిత, ఏ భాస్కర్‌రావు, వీరస్వామి పాల్గొన్నారు.

రైతులను ఇబ్బందులు పెడుతున్న అధికారులు

కేసముద్రం, మే 21 : ఎన్నో ఏళ్ల నుంచి వ్యవసాయం చేసుకుంటున్న రైతులను కూడా ఫారెస్టు అధికారులు ఇబ్బందిపెడుతున్నారని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా నాయకుడు కొత్తపల్లి రవి అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. పట్టా భూములున్న రైతులను కూడా దున్నకుండా ఫారెస్ట్ అధికారులు ఆపివేస్తున్నారని ఆరోపించారు. రైతుల నుంచి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని, డబ్బులు ఇవ్వని వారిని ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. ఫారెస్టు అధికారులు తమ విధానాన్ని మార్చుకొని రైతులకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో కన్నంతరెడ్డి భాస్కర్‌రెడ్డి, కందాల రంగయ్య, జంపాల రాంప్రసాద్, రవి, మల్లయ్య పాల్గొన్నారు.

ఉపాధి బిల్లులు వెంటనే చెల్లించాలి

గార్ల, మే 21: ఉపాధి కూలీల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు వంగూరి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మంగళవారం ఉపాధి కూలీలతో కలిసి ఆయన మాట్లాడుతూ పని ప్రదేశాల్లో సౌకర్యాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో వీరన్న, బిక్కు, రామ్మూర్తి, నీలా పాల్గొన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాల పనుల్లో వేగం పెంచాలి

నెల్లికుదురు, మే 21 : పాఠశాలల పునఃప్రారంభం నాటికి అమ్మ ఆదర్శ పాఠశాలల్లో పనులు పూర్తి చేయాలని జడ్పీ సీఈవో నర్మద సూచించారు. మండలంలోని వావిలాల, బంజర, పార్వతమ్మగూడెం, నెల్లికుదురు గ్రామాల్లో అమ్మ ఆదర్శ పాఠశాల పనులను ఎంపీడీవో బాలరాజుతో కలిసి మంగళవారం పరిశీలించి మాట్లాడారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనులను హెచ్ఎంలు, విద్యార్థుల తల్లిదండ్రులు నిత్యం పర్యవేక్షించాలన్నారు. ఎంపీడీవో బాలరాజు, ఏఈఈ(ఆర్‌అండ్‌బీ) ఏఈ రాజు, హెచ్ఎంలు పాల్గొన్నారు.